RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

AKSHARA VEDAM TELUGU DAILY

సంచిక : 309 | సంపుటి : 02 | శనివారం 27-9-2025 | పేజీలు -8 | వెల: రూ. 05.00

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాప్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

తెలంగాణ స్టేట్ బ్యూరో పొన్నం ప్రసాద్ గౌడ్
9666992524




## మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

- ఫార్మా ఉత్పత్తులపై వందశాతం టాక్స్
- భారతీయ ఔషధ పరిశ్రమలు లక్ష్యంగా సుంకాలు

**వాషింగ్టన్,**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. బ్రాండెడ్, పేటెంట్ ఉన్న ఔషధ ఉత్పత్తుల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అమెరికాలో ప్లాంట్‌లను నిర్మిస్తున్న విదేశీ ఔషధ తయారీ సంస్థలకు ఈ సుంకాలు వర్తించవని పేర్కొన్నారు.

-మిగతా 2 లో



## మహిళలతో పెట్టుకుంటే అంతే సంగతులు

- కేటీఆర్ తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క
- రవీంద్రభారతిలో బతుకమ్మ ఉత్సవాలకు హాజరు

**హైదరాబాద్**
మహిళలతో పెట్టుకున్న వారు ఎవరూ బాగుపడరని మంత్రి సీతక్క హెచ్చరించారు. సొంత ఇంట్లో ఆడపడచుకు న్యాయం చేయలేని వారు తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం గాంధీ భవన్ లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. సొంత ఇంటి ఆడబిడ్డను గోస పెడుతున్నారని.. మాజీ మంత్రి కేటీఆర్ కు ఇది తగునా..? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేపడుతున్న మహిళా సంక్షేమ కార్యక్రమాల్లో మహిళా కాంగ్రెస్ భాగస్వామ్యం కానుందని ఉద్ఘాటించారు. మహిళా కాంగ్రెస్‌ను

-మిగతా 2 లో



## ఒక్కో మహిళ ఖాతాలో రూ.10 వేలు

- 75 లక్షల మంది మహిళా ఖాతాలో జమ
- బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయం
- మహిళా రోజ్‌గార్‌కు ప్రధాని మోడీ ప్రారంభం


**న్యూఢిల్లీ/పాట్నా**
అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ

-మిగతా 2 లో

# రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

**బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జిఓ జారీ**

- కమిటీ సిఫారసులను ఆమోదించిన ప్రభుత్వం
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు
- ఉన్నతాధికారులతో ఎన్నికల సంఘం భేటీ









**హైదరాబాద్**
తెలంగాణలో పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జి.ఓ నెం.9ను శుక్రవారం విడుదల చేసింది. ఈ రిజర్వేషన్ల ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. శనివారం ఉదయం ముఖ్య కార్యదర్శి, డీజీపీ, ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్, భద్రతా ఏర్పాట్లపై చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బుసాని వెంకటేశ్వరరావు కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే

-మిగతా 2 లో




## ట్రంప్‌తో పాక్ ప్రధాని భేటీ

- గొప్ప నేతలతో సమావేశమంటూ అమెరికా అధ్యక్షుడి పొగడ్తలు

**వాషింగ్టన్**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్, అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో కూడా పాల్గన్నారు. ఈరోజు గొప్ప నాయకులు వస్తున్నారు, వారితో ఇక్కడే సమావేశం జరుగుతుందంటూ సమావేశానికి ముందు ట్రంప్ విలేకర్లతో వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారమే ట్రంప్, షరీఫ్ సమావేశమయ్యారు. అమెరికా, పాకిస్తాన్‌ల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో దాదాపు గంటా 20 నిముషాలు పాటు ఈ సమావేశం సాగింది. ఓవల్ ఆఫీసులో జరిగిన ఈ సమావేశానికి మీడియాను దూరంగా వుంచారు. అమెరికా అధ్యక్షుడితో షరీఫ్ మొదటి సమావేశం ఇదే. 2019లో ఇమ్రాన్ ఖాన్ తర్వాత ఇంతవరకు పాక్ ప్రధాని ఎవరూ ఓవల్ ఆఫీసులో అడుగుపెట్టలేదు. ద్వైపాక్షిక

-మిగతా 2 లో



## తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం


- ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు

**హైదరాబాద్**
తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా ఉన్న శివధర్ రెడ్డి ప్రస్తుతం తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పని చేస్తున్నారు. అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు.హైదరాబాద్‌లో జన్మించిన శివధర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ (పెద్దతుండ్ల) గ్రామానికి చెందినవాడు. ప్రైమరీ స్కూల్ నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్‌లో

-మిగతా 2 లో

## అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్లకు సీఎం రేవంత్ ఆదేశం
- లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- భారీ వర్షాలపై సీఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్,**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ మహానగరంతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు- ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు- వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ క్రమంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో

-మిగతా 2 లో



## రష్యా ఆర్మీలో 27 మంది భారతీయులు

- భారత విదేశాంగ శాఖ వెల్లడి

**న్యూఢిల్లీ,**
ప్రస్తుతం రష్యా సైనిక దళంలో 27 మంది భారతీయులు పనిచేస్తున్నారని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ విషయంలో తాము ఆ 27 మంది బాధిత కుటుంబ సభ్యులతో టచ్‌లో ఉన్నామని ఆ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. రష్యా ఆర్మీలోకి భారతీయ పౌరులను ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని మరోసారి కోరుతున్నామని, దీని వల్ల వారి జీవితం, ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం జరుగుతున్న క్రమంలో కొన్ని రిక్రూట్‌మెంట్ సంస్థలు భారత దేశంలోని నిరుద్యోగులను మభ్యపెట్టి రష్యా సైన్యంలో చేర్చాయని ఆయన చెప్పారు.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

**తడిసి ముద్దయిన నగరం**

- ఇబ్బందులు పడ్డ నగర వాసులు
- పటాన్‌చెరు వద్ద హైవేపై నిలిచిన ట్రాఫిక్
- కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్

**హైదరాబాద్,**
హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. శుక్రవారం కూడా భారీ వర్షం కురుస్తుండటంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగం అప్రమత్తమైంది. ట్రాఫిక్ సమస్యలు, ప్రజల భద్రతా దృష్ట్యా వివిధ కంపెనీలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని సూచించింది. పరిస్థితిని అర్థం చేసుకొని సహకరిం చాలని కోరింది. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. మరోవైపు హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో పలుచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఛత్రినాక, తార్నాక, హబ్సిగూడ, నాచారం,

-మిగతా 2 లో



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

**బీఆర్ఎస్ అభ్యర్థిగా గోపీనాథ్ సతీమణి**



**హైదరాబాద్,-**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని భారత రాష్ట్ర సమితి ప్రకటించింది. ఇటీవల మృతిచెందిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. దీంతో అభ్యర్థి పేరును పార్టీ వెల్లడించింది.అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. జూబ్లీహిల్స్ అభ్యర్థిగా భారత రాష్ట్ర సమితి ప్రకటించిన అనంతరం మాగంటి సునీత మీడియాతో మాట్లాడారు. తనపై విశ్వాసంతో ఉపఎన్నికకు అభ్యర్థిగా పార్టీ అవకాశం

-మిగతా 2 లో

# మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

(మొదటి తరువాయి)



అదేవిధంగా అప్‌హోస్టర్డ్ ఫర్నిచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారీఫ్‌లు విధిస్తున్నట్లు- చెప్పారు. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి తీసుకొస్తామన్నారు. జాతీయ భద్రతతో పాటు- ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు- తన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ ద్వారా ట్రంప్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు తీసుకున్న ఈ నిర్ణయంతో భారతీయ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత ఫార్మా కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తంగా 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది. ఇందులో 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు అమెరికాకే ఎగుమతి అయ్యాయి. అంటే మొత్తం ఎగుతుల్లో ఇది 31 శాతం. ఇక అగ్రరాజ్యంలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45 శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15 శాతం మన దేశం నుంచి సరఫరా చేసినవే కావడం గమనార్హం.

# మహిళలతో పెట్టుకుంటే అంతే సంగతులు

(మొదటి తరువాయి)



మరింత బలోపేతం చేస్తామని చెప్పుకొచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాదని... మహిళలను బస్సు ఓనర్లను చేశామని ఉద్ఘాటించారు. అభయహస్తం నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం కాజేసిందని మంత్రి సీతక్క ఆరోపించారు. మరోవైపు... రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం రవీంద్రభారతిలో పువ్వుల బతుకమ్మ పాటను ఆవిష్కరించారు. తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పువ్వుల బతుకమ్మ పాటను "V "S సంస్థ నిర్వాహకులు రూపొందించారు. సింగర్స్ గడ్డం సంతోష్, శ్రీనిధి పువ్వుల బతుకమ్మ పాటను ఆలపించగా.. నయని పావని నటించింది. ఈ సందర్భంగా సింగర్స్, నాయని పావనీని మంత్రి సీతక్క, కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరా శోభన్ సన్మానించారు.

# ఒక్కో మహిళ ఖాతాలో రూ.10 వేలు



(మొదటి తరువాయి)

సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం పశు పోషణ, వ్యవసాయం, -టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ మీకోసం పని చేస్తున్నారు. గత ప్రభుత్వం అలా కాదు. లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ... సీఎం పదవిని కోల్పోయినప్పుడు.. తన సతీమణిని ముఖ్యమంత్రిని చేశారు. తన కుటుంబం గురించి మాత్రమే ఆందోళన చెందారు. మేం మాత్రం బిహార్ ప్రజలందరి కోసం పనిచేస్తామని విపక్ష ఆర్జేడీపై నీతీశ్‌కుమార్ విమర్శలు చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

(మొదటి తరువాయి)

ఆధారంగా 42% రిజర్వేషన్లు నిర్ణయించబడ్డాయి. ఆర్టికల్స్ 40, 243D, 243T తో పాటు డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్ ప్రకారం ఈ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఈ బిల్లకు ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం అమలులోకి రాబోయే ఈ రిజర్వేషన్లతో తెలంగాణ దేశంలోనే తొలిసారి బీసీలకు పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రంగా నిలిచింది. ఈ నిర్ణయంతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనుంది. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో బీసీ వర్గాల ప్రాధాన్యం మరింత బలపడనుంది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న BC కోటాను 42%కు పెంచే బిల్లులు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, SC, ST, BC లకు 50% మించి రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి




ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ BC కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42% BC కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50% సబ్-కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు , జిల్లా పరిషత్తులు లో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం కు సిఫార్సు చేస్తుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. మొదటి దశలో జిల్లా పరిషత్తులు చైర్మన్‌లు (31), జెడ్పీటీసీలు లు (566), ఎంపీపీ ప్రెసిడెంట్లు (566), ఎంపిటీసీలు(5,773) ఎన్నికలు. రెండో దశలో గ్రామ పంచాయతీలు (13,000o) జరుగుతాయి. అయితే ఈ జీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42% బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. "జీవోజారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

# తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం

(మొదటి తరువాయి)

చదువుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్బీ పూర్తి చేసి కొంతకాలం అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేసి తర్వాత సివిల్ సర్వీసెస్ క్లియర్ చేసి 1994లో ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ప్రవేశించారు. ఏఎస్పీగా విశాఖపట్నంలోని అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లిలో పని చేశారు. గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండర్‌గా, బెల్లంపల్లి, ఆదిలాబాద్, నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల ఎస్పీగా సేవలందించారు. జిల్లాల ఎస్పీగా, డీఐజీ ఎస్ఐబీగా మావోయిస్టుల అణిచివేతలో కీలక పాత్ర పోషించారు. 2014-2016 మధ్యన తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటలిజెన్స్ చీఫ్‌గా పని చేశారు. 2016 నయీం ఎన్‌కౌంటర్‌లో ఆపరేషన్‌ను ప్లాన్ చేశారు.ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో కూడా శివధర్ రెడ్డి పని చేశారు. నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు ఎస్పీగా పని చేస్తున్న సమయంలో అనేక సెన్సేషనల్ కేసులను పర్యవేక్షించారు. 2007లో మక్కా మసీదులో బాంబు పేలుళు, పోలీసు కాల్పులలో 14 మంది చనిపోయిన సంఘటన తర్వాత హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా శివధర్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అత్యంత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన ఆ సమయంలో రాత్రి పగలు శ్రమించి, అన్ని వర్గాల ప్రజలలో ధైర్యం నింపి శాంతి భద్రతలను సమర్థవంతంగా కాపాడారు. విశాఖపట్నం పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో రోడ్ భద్రత కోసం ఆరైవ్ అలైవ్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా పనిచేశారు. పర్సనల్ వింగ్‌లో ఐజి, అడిషనల్ డీజీగా సేవలందించారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంటెలిజెన్స్ చీఫ్‌గా మళ్ళీ శివధర్ రెడ్డి నియామకం అయ్యారు. గ్యాలంట్రీ మెడల్, పోలీస్ మెడల్, ప్రెసిడెంట్ మెడల్, ఐక్యరాజ్యసమితి మెడల్ సహా అనేక అవార్డులను శివధర్ రెడ్డి అందుకున్నారు.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

(మొదటి తరువాయి)



కూకట్‌పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట్, ప్రగతినగర్, ఆల్విన్ కాలనీ, చార్మినార్, యూకత్‌పురా, ఓయూ క్యాంపస్, హైదర్‌నగర్, బాచుపల్లి, వివేకానంద నగర్, చార్మినార్, చాంద్రయణగుట్ట, బహదూర్‌పురా, లాలాపేట్, మల్లాపూర్, ఉప్పుగూడ, బార్కస్, బషీర్‌బాగ్, అబిడ్స్, కోఠి సహా పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మియాపూర్ మంజీరా పైపులైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మైహోం మంగళ మార్గంలో రైల్వే అండర్ పాస్‌లోకి వరదనీరు చేరింది. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మియాపూర్ మంజీరా పైపు లైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మై హోం మంగళ మార్గంలో రైల్వే అండర్‌పాస్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో గురువారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి 65వ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్ వద్ద నుంచి రుద్రారం వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంగారెడ్డి నుంచి ఇస్నాపూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వరద నీటిలో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. దీంతో కార్యాలయాలకు వెళ్లాల్సిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, వికారాబాద్, మహ

# ట్రంప్‌తో పాక్ ప్రధాని భేటీ

(మొదటి తరువాయి)

సంబంధాలు, వాణిజ్యం, ప్రాంతీయ భద్రత, అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లతో పాటు పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది.

# అప్రమత్తంగా ఉండాలి



ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు- ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని.. ఆ దిశగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలంటూ సీఎస్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. అందులోభాగం ఉద్యోగులకు ఈ రోజు.. అంటే శుక్రవారం సాఫ్ట్ వేరు నిపుణులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలంటూ ఐటీ-కంపెనీలను ఇప్పటికే సూచించింది. అలాగే వివిధ ప్రాంతాల్లోని రహదారులపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ బృందాలు రంగలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

(మొదటి తరువాయి)

కల్పించిందన్నారు. కేసీఆర్, కేటీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. తనకు ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నానని సునీత పేర్కొన్నారు.

# 2,417 మంది భారతీయుల బహిష్కరణ..

## అమెరికా గణాంకాల విడుదల



**న్యూఢిల్లీ**

ఈ ఏడాదిలో ఇప్పటివరకు 2400 మందికి పైగా భారతీయులను అమెరికా బహిష్కరించిందని విదేశాంగ శాఖ శుక్రవారం తెలిపింది. ఆ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మాట్లాడుతూ భారత్ చట్ట విరుద్ధ వలసలకు వ్యతిరేకమని, చట్టబద్ధంగా ప్రజలు వలస వెళ్లే మార్గాలను ప్రోత్సహించాలనుకుంటోందని తెలిపారు.జనవరి నుంచి ఇప్పటివరకు 5,417 మంది భారతీయులు అమెరికా నుంచి బహిష్కరించబడ్డారని లేదా స్వదేశానికి పంపించివేయబడ్డారని ఆయన తెలిపారు.

# తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ

**– పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య**



**అక్షర వేదం:సెప్టెంబర్ 26,రామగిరి.** రామగిరి మండల కేంద్రం సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తాలో సెంటినరీ కాలనీ రజక సంఘం ఆధ్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త, రామగిరి మండల రజక సంఘం గౌరవ అధ్యక్షులు నాగేల్లి సాంబయ్య చాకలి ఐలమ్మ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ బడుగు బలహీన వర్గాలకు స్ఫూర్తి ప్రదాత నవాబుల దొరల,దేశముఖుల,జాగీర్దారుల నిర్బంధపు రోజులలో బలహీనవర్గాలు కుల వృత్తి పనులు చేసుకుంటూ బతుకుతున్న రోజుల్లో దొరల ఇండ్లలో ఎట్టి చాకిరీ చేస్తూ వారి కాళ్ళ కింద పడి ఉండాల్సిన సందర్భాన్ని చూసి మనము కులవృత్తినే కాకుండా వ్యవసాయం చేసుకుంటూ ముందుకు రావాలని ఆర్థికంగా ఎదగాలని ఆ రోజులలో సుమారు 40 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసి మంచి పంట పండించిన తరుణంలో విసునూరు దేశముఖు రామచంద్రారెడ్డి చాకలి ఐలమ్మ పండించిన పంట దోచుకుపోదామని పంట మీదికి వస్తే వారందరినీ చాకలి ఐలమ్మ ఒంటి చేత్తో కారంపొడి రోకలిబండలతో అందరిని తరిమింది దీనిపై ఐలమ్మ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసినప్పటికీ ఐలమ్మ జంకకుండా కమ్యూనిస్టు పార్టీలో చేరి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహిస్తూ మొత్తం దొరలందరిని తరిమి కొట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ.చాకలి ఐలమ్మ వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న తెలంగాణ బిడ్డలు ఆమె స్ఫూర్తితో రాబోయే రోజు లోపల వారి ఆశయాలకు అనుగుణంగా ముందు కదలాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలను,రజక కుల బాంధవులందరినీ కోరుతున్నాం అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్బండ్ పై పెట్టాలని మరియు జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని పెద్దపెల్లి జిల్లా రజక సంఘం తరపున ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండలం రజక సంఘం అధ్యక్షులు ధర్మల రాజయ్య,పెద్దపెల్లి జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి కొత్తపల్లి రాయమల్లు,సెంటినరీ కాలనీ రజక సంఘం అధ్యక్షులు పున్నం సమ్మయ్య, సంఘం పెద్ద మనుషులు చెలికట్ల మల్లేష్,కొల్లూరి రాములు,ధర్మల శ్రీనివాస్, రాజు,సదానందం,రవి, మాదాసి కనకయ్య,జాలిగాపు ప్రదీప్,మిట్టపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కంపెనీ స్థాయి షెటిల్, టి.టి పోటీలు








**జాతీయ భూమి సెప్టెంబర్ 26 రామగిరి** క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన కంపెనీ స్థాయి షటిల్ బ్యాట్మెంటన్, టేబుల్ టెన్నిస్ పోటీలలో భాగంగా శుక్రవారం కమ్యూనిటీ హాల్ నందు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటములు తాత్కాలికమని , కావున క్రీడాకారులు పట్టు వదలకుండా సాధన చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని అన్నారు. క్రీడాకారులు క్రమం తప్పకుండా సాధన చేస్తూ కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ పోటీలను నిర్వహించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, విజయవంతం చేయడంలో కృషి చేసిన నిర్వాహకులందరికీ అభినందనలు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ పోటీల సందర్భంగా చాలా చక్కని వసతులు, ఏర్పాట్లు చేశారని అన్నారు.ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా నిర్వాహకులు ఈ పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు.అనంతరం త్వరలోనే పదవి విరమణ పొందనున్న సీనియర్ క్రీడా కారులను సన్మానించారు.ఈ పోటీల్లో బెల్లంపల్లి-మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం -1 & 2, రామగుండం 3 -భూపాలపల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పోరేట్-కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయిస్వరూప్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**నివాళులర్పించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్**

**ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి.**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/ఘట్కేసర్: సెప్టెంబర్ 26,** ఘట్కేసర్, లక్ష్మీ నరసింహ కాలనీలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాటి దుర్మార్గాలకు, పెత్తందారులకు, దోపిడీకి, అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ.నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాటం చేసి... ఇక్కడ స్వతంత్రం వస్తే పేదల బతుకులు బాగుపడతాయని ఆశించిన మహనీయురాలు అని కొనియాడారు. లక్ష్మీ నరసింహ కాలనీలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు,కార్మిక సంఘాల ఐక్యతతో కుదిరిన పి ఎల్ ఆర్ బోనస్ ఒప్పందం సిఐటియు

**లాభాల వాట సర్కులర్ ను విడుదల చేసి వెంటనే కార్మికుల ఖాతాలో వేయాలి**





**అక్షర వేదం:సెప్టెంబర్ 26,రామగిరి** బొగ్గు గని కార్మికులకు ఈ సంవత్సరం లక్ష మూడు వేల రూపాయల వార్షిక బోనస్ అందుతుందని సీఐటీయూ నాయకులు,స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యుడు డి.డి.రామానందన్ తెలిపారు,కోల్ ఇండియాలో 2024- 2025 సంవత్సరం వచ్చిన లాభాలపై సెప్టెంబర్ 25 న,బోనస్‌లపై చర్చించడానికి స్టాండర్డైజేషన్ కమిటీ కోల్కతాలో సమావేశమైంది,చాలా చర్చల తర్వాత,చివరకు లక్ష మూడు వేల రూపాయల బోనస్‌ను నిర్ణయించడం జరిగింది,కోల్ ఇండియాలో దుర్గా పూజకు ముందు బోనస్ చెల్లించడం ఆనవాయితిని జాతీయ కార్మిక సంఘాలుగా నిలబెట్టుకున్నామని గత సంవత్సరం కంటే పెరుగుదల రూ.8,750/- రూపాయలు, ఉండగా ఈ సంవత్సరం,పెరుగుదల రూ.9,250/- రూపాయలుకు పెంచుకోవడం జరిగిందని, 26.09.2025 న కోల్ ఇండియా కార్మికులకు వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని,కార్మిక సంఘాల పిలుపుమేరకు కార్మికులు ఒకరోజు సమ్మెను విజయవంతం చేస్తూ కార్మిక సంఘాలకు చేకూర్చిన బలం వలన ఈరోజు కార్మిక సంఘాలు ఐక్యతతో మేనేజ్మెంట్ పై ఒత్తిడి తెచ్చి బోనస్ ను సాధించి కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని సిఐటియు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మంద నరసింహారావు (జేబీసీసీఐ) ద్వారా ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ సభ్యులు కుంట ప్రవీణ్ కుమార్ కార్మికులకు తెలియజేశారు.

## మున్సిపల్ కమిషనర్ ఆద్వర్యంలో చాకలి ఐలమ్మ జయం తి వేడుకలు



**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 26:** చాకలి ఐలమ్మ జయంతి పురస్క రించుకొని మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ చాకలి ఐలమ్మ విగ్ర హానికి పూలమాలలు వేసి ఘనం గా వేడుకలు పాల్గొన్నారు ఈ కార్య క్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్ష య్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజ నీర్ విష్ణు ,ముజీబ్, పిప్పర శేఖర్, పిప్పెర దశరథం, ఎండి నిజాం,వా ల్గోట్ నరేష్, తదితరులు పాల్గొ న్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో 130వ చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమము



**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 26:** మెట్ పల్లి పట్టణంలోచాకలి ఐ లమ్మ జయంతి కార్యక్రమమును ఘనంగా నిర్వాహించారు. బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ ర ఘు,పార్లమెంట్ కో కన్వీనర్ గుం టుక సదాశివం ,రాష్ట్ర కౌన్సిల్ మెం బర్ నరేందర్ రెడ్డి ,బీజేపీ సీనియర్ నాయకులు కల్లూరి సురేష్, బీజే వైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కలి కోట శ్రీకాంత్, పూల మాలలు వేసి ఐలమ్మ చేసిన పోరాటాలను జ్ఞాప కం చేసుకున్నారు.ఈ కార్యక్రమం లో వన్నెల అంజయ్య, కలికోట వే ణు పుల్లూరి అంశయ్య, బుచ్చిరా జం ,వన్నెల లక్ష్మణ్, పిప్పర దశర థం ,శంకర్, రాజయ్య, లక్ష్మణ్, ల క్ష్మీరాజం, భూమయ్య ,రజక సం ఘం సభ్యులు తదితరులు పాల్గొన డం జరిగింది

## ఓసీపి-2 లో భారీ వర్షానికి నీట మునిగిన మైనింగ్ ఆఫీసులు

**ఉద్యోగుల భద్రత,సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలి - వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి**





**అక్షర వేదం:సెప్టెంబర్ 26,రామగిరి.** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షంతో నిన్న కాలువ తెగిపోవడంతో ఓసీపి-2 మైన్ మేనేజర్ ఆఫీస్,వెల్ఫేర్ సెక్షన్,క్యాంటీన్, మ్యాన్‌వే,సైట్ ఆఫీస్,సర్వే ఆఫీస్, ఎస్.ఎం.ఈ సెక్షన్ పూర్తిగా నీటమునిగాయి.ఆఫీసుల్లో పనిచేస్తున్న సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఫైల్ లు , పరికరాలు, ఫర్నిచర్ కూడా దెబ్బతిన్నాయి.ఈ ఘటనపై ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రతిసారీ వర్షాల సమయంలో ఎస్.ఎం.ఈ సెక్షన్,మ్యాన్ వే, సైట్ ఆఫీసు మునిగి పోతున్నాయి,ఇలాంటి సమస్యలు మళ్లీ జరగకుండ యాజమాన్యం తక్షణమే శాశ్వత చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఈ ఆఫీసులన్ని డౌన్ ఉన్నాయి కాబట్టి ఎత్తు లేపి నిర్మించాలి,బలమైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.లేకపోతే భవిష్యత్తులో పనులపై తీవ్ర ప్రభావం పడుతుంది తెలిపారు.అలాగే ఉద్యోగుల భద్రత,సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన యాజమాన్యాన్ని కోరారు. నీట మునిగిన ప్రదేశాలను,వాటి పరిస్థితులను పరిశీలించిన వారిలో కేంద్ర కార్యదర్శి వుయ్యాల కుమారస్వామి,పిట్ సెక్రటరీ రామిడ్ల మనోహర్ తదితరులు ఉన్నారు.

## దుర్గామాత పూజ లో పాల్గొన్న జి.ఎం లు



**అక్షర వేదం: సెప్టెంబర్26,రామగిరి.** సింగరేణి అడ్రియాల లాంగ్ వాల్ గని నందు దుర్గామాత శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం చండీ హోమం,మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు సతీసమేతంగా పాల్గొని దుర్గామాత కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహించిన మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,మేనేజర్ పెంచలయ్య తో పాటు ఇతర అధికారులు,కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో మెగా హెల్త్ క్యాంప్



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/ఘట్కేసర్: పోచారం,సెప్టెంబర్ 26,** సింగపూర్ టౌన్షిప్ పోచారం - పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ మల్కా కొమురయ్య ఎం ఎల్ సి మరియు డైరెక్టర్ సుశీల్ కుమార్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. వజ్ర హాస్పిటల్, నారేపల్లి వారి సహకారంతో ఈ హెల్త్ క్యాంప్ ని ఘనంగా నిర్వహించారు.ఈ ప్రోగ్రాం ముఖ్యఅతిథిగా వి హెచ్ పి తెలంగాణ రాష్ట్ర లీగల్ సేల్ లేడీ కన్వీనర్ అయినటువంటి హైకోర్టు లాయర్ పల్లా రాధిక శర్మ పాల్గొన్నారు.డాక్టర్ ప్రకాష్ గుగులోతు పేషెంట్స్ కి మెరుగైన వైద్య సేవలు అందించారు.

## గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్ ఆవిష్కరించిన రామ్‌రాజ్ కాటన్




**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (అక్షర వేదం) :** పండుగ సీజన్ దగ్గరపడుతున్న తరుణంలో భారతీయ సాంప్రదాయ దుస్తులలో విశ్వసనీయ బ్రాండ్‌గా పేరుపొందిన రామరాజ్ కాటన్ తన కొత్త 'గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్' ను ఆవిష్కరించిందని రామ్‌రాజ్ కాటన్ చైర్మన్ కె.ఆర్.నాగరాజన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక శ్రేణిలో సంప్రదాయాన్ని గౌరవిస్తూ పండుగ వైభవాన్ని ఆస్వాదించాలనుకునే పురుషుల కోసం రూపొందించ బడిందని తెలిపారు. దశాబ్దాలుగా, రామ్‌రాజ్ కాటన్ ఆధునిక అవసరాలకు అనుగుణంగా స్వదేశీ వారసత్వాన్ని గౌరవిస్తోందని అన్నారు. తమ గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్ నాణ్యత, సంప్రదాయం పట్ల ఉన్న నిబద్ధతకు ప్రతిబింబం అన్నారు. ఈ కలెక్షన్లు జీవితంలోని గొప్ప సందర్భాల కోసం రూపుదిద్దుకున్నాయని తెలిపారు. అక్కడ సాంప్రదాయ దుస్తులు కేవలం వస్త్రధారణగానే కాకుండా చక్కదనం, వారసత్వం, ఆనందకరమైన వేడుకల ప్రతీకగా మారతాయని పేర్కొన్నారు. గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్స్ ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రామ్‌రాజ్ కాటన్ ఎక్స్‌క్లూజివ్ షోరూమ్‌లలో, ప్రముఖ టెక్స్‌టైల్ అవుట్‌లెట్‌లలో, అలాగే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# ఘనంగా ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హాకథాన్-25

### -విద్యార్థి ఆవిష్కరణలకు వేదికైన కే.ఎల్.హెచ్




**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (అక్షర వేదం) :**
నగరంలోని కే.ఎల్.హెచ్ క్యాంపస్‌లోని ఎంట్రప్రెన్యూర్షిప్ అండ్ డెవలప్మెంట్ సెల్(ఈడీసీ) ఆధ్వర్యంలో ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హాకథాన్(ఎస్ఐహెచ్)-2025ను కే.ఎల్.హెచ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.కోటేశ్వరరావు మార్గదర్శకత్వంలో విజయవంతంగా నిర్వహించినట్లు ఈడీసీ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 24 గంటలపాటు కొనసాగిన ఈ హాకథాన్ విద్యార్థులలో సృజనాత్మకత, జట్టు భావన, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడమే కాకుండా, వారి పారిశ్రామిక దృక్పథం, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పదును పెట్టే వేదికగా నిలిచిందన్నారు. ఈ ఇన్నోవేషన్ మరాథాన్‌లో మొత్తం 612 మంది విద్యార్థులు(275 మంది బాలికలు, 337 మంది బాలురు) పాల్గొన్నట్లు చెప్పారు. స్మార్ట్ ఆటోమేషన్, మెడిటెక్, గ్రీన్ టెక్నాలజీ, బ్లాక్‌చెయిన్, స్మార్ట్ ఎడ్యుకేషన్ వంటి రంగాల్లో సృజనాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. బీ.టెక్, బీసీఏ, ఎంసీఏ విద్యార్థులు రోబోటిక్స్, వ్యవసాయం, పర్యాటకం, అంతరిక్ష సాంకేతికత వంటి విభిన్న థీమ్‌లపై వాస్తవ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేశామన్నారు.

# జనాభా ప్రాతి పదికన యాద వులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం

### - యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మ ల్లేష్ యాదవ్



**అక్షర వేదం/జగిత్యాల సెప్టెంబర్ 26:**
జనాభా ప్రాతి పదికన ప్రభుత్వాల పరంగా,పార్టీల పరంగా,కుల సం ఘాల పరంగా యాదవులకు న్యా యం జరిగే వరకు పోరాటం చేస్తా మని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గన వేని మల్లేష్ యాదవ్ అన్నారు. జ గిత్యాల పట్టణం లోని ఉప్పరి పేట యాదవ సంఘ సభ్యుల సమావే శాన్ని ఉప్పరి పేట యాదవ సంఘ భవనంలో నిర్వహించారు.సమావే శంలో జిల్లా ముఖ్య సలహాదారు చిర్రం ప్రకాష్ యాదవ్, జిల్లా కార్య వర్గ సభ్యులు మ్యాదరవేనిరామాం జనేయులు,పన్నాల హరీష్, అరి కంటి సాగర్, అలిశెట్టి బుచ్చి రా ములు,బర్ల మధు,చెండి కొముర య్య, బండ శేఖర్,గంగణవేని శంక ర్, జక్కుల రాజేష్ జగిత్యాల పట్ట ణ నాయకులు.బడే అనిల్, మాను క కన్నయ్య,నీలం మోహన్, వెంకటే ష్ లతో కలిసి ముఖ్య అతిధిగా పా ల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కా రం,న్యాయంగా యాదవులకు ద క్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు. అనంత రం జగిత్యాల పట్టణంలోని ఉప్పరి పేట యాదవ సంఘ సభ్యులు మొ త్తం 102 మంది,సభ్యత్వం తీసు కోగ వారికి జిల్లా ఇంచార్జిలతో కలి సి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాద వ్.ఈ కార్యక్రమంలోఉప్పరి పేట యాదవ సంఘ పెద్ద మనుషులు సభ్యులు.గడ్డం గంగన్న,ఎక్కల్దేవి చిన్న గంగారాం,గడ్డం గంగారెడ్డి, కుడుకల సాయిలు,పుల్లే భూమ య్య,కాసావేణి మహేష్,ఎక్కల్ దేవి గంగారాం,మానుక గోపాల్, మానుక గంగన్న,ఎక్కల్ దేవి రా జన్న, తిరుపతి, మధు సంఘ స భ్యులు పాల్గొన్నారు..

# ఎక్స్ పీరియన్స్ జోన్ ను ఆవిష్కరించిన సైబర్ పవర్ పిసి ఇండియా

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (అక్షర వేదం) :**




ఉత్తర అమెరికా యొక్క నెం.1 గేమింగ్ పీసీ తయారీదారు సైబర్ పవర్ పిసి శుక్రవారం నగరంలోని విశాల్ పెరిఫెరల్స్ లో తన మొట్ట మొదటి ఎక్స్ పీరియన్స్ జోన్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రారంభోత్సవంలో సైబర్ పవర్ పిసి ఇండియా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ విశాల్ పరేఖ్, విశాల్ పెరిఫెరల్స్ డైరెక్టర్ వికాస్ హిసారియా మాట్లాడుతూ గేమర్ లు, స్ట్రీమర్ లు, కంటెంట్ సృష్టికర్తలు, పీసీ ఔత్సాహికులు అధిక పనితీరు గల హార్డ్ వేర్ తో నిజమైన హ్యాండ్ ఆన్ టైమ్ ను పొందగల ఉచిత 'ఓపెన్-టు-ఆల్ హబ్'ను సృష్టించిందన్నారు. ఈ చొరవ సైబర్ పవర్ పిసి ఇండియా, విశాల్ పెరిఫెరల్స్ మధ్య దీర్ఘకాలిక అనుబంధానికి నాంది పలికిందన్నారు. భారతదేశం యొక్క పిసి గేమింగ్ పర్యావరణ వ్యవస్థను గ్రౌండ్ అప్ నుండి నిర్మించడానికి బ్రాండ్ యొక్క నిబద్ధతను విస్తరిస్తుందని తెలిపారు. ఎక్స్ పీరియన్స్ జోన్ అధిక పనితీరు గల సైబర్ పవర్ పిసి గేమింగ్, సృష్టికర్త పిసిలతో అమర్చబడి ఉందన్నారు.

# కనీస మద్దతు ధర పై పత్తి కొనుగోలు సిద్దంగాఉండాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ జిన్నింగ్ మిల్లులకు పత్తి తీసుకుని రావాలి

### పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి, సెప్టెంబర్-26:**
ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే పత్తి పంటను కనీసం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2025-26 ఖరీఫ్ సీజన్లో పెద్దపల్లి జిల్లాలో 48 వేల 215 ఎకరాలలో పత్తి పంట సాగు జరిగిందని, 5 లక్షల 78 వేల 580 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా ఉందని, అక్టోబర్ 15 తర్వాత పత్తి దిగుబడి ప్రారంభమవుతుందని, నవంబర్ డిసెంబర్ నెలలో అధికంగా పంట వస్తుందని అన్నారు.మార్కెట్ లో నాణ్యమైన పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువగా రేట్ పలికితే వెంటనే సిసిఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి పంట కొనుగోలు చేసేందుకు 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

పత్తి 8 శాతం తేమ ఉన్నట్టయితే కనీస మద్దతు ధర రూ.8110/- ఉన్నదని. పత్తి రైతులు తమ పత్తిని తక్కువ ధరకు దళారులకు కానీ, మధ్యవర్తులకు కానీ, ఇతరులకు కానీ అమ్ముకోకుండా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు సీసీఐ వారిచే పెద్దపెల్లి మార్కెట్ యార్డ్ , రెండు జిన్నింగ్ మిల్లులు, సుల్తానాబాద్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు, కమాన్ పూర్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు మొత్తం 5 పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.పత్తి రైతులు తమ పత్తిని తీసుకొని వచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొవాలని , నాణ్యమైన పత్తి పంటను వెంటనే కనీస మద్దతు ధర పై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పత్తి పంట కొనుగోలు నిమిత్తం జిన్నింగ్ మిల్లులో నీరు , టాయిలెట్ అవసరమైన పరికరాలు మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు పత్తి పంట తీసుకొని వచ్చే రైతులు తమ బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, దీనిపై రైతులలో అవసరమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి పంట అమ్మవద్దని, మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రైవేట్ వ్యాపారుల వద్ద మద్దతు ధర లభించని పక్షంలో నేరుగా జన్మింగ్ మిల్లులకు వచ్చి పత్తి పంట అమ్ముకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పత్తి పంటను క్రాప్ బుకింగ్ ప్రకారం సమీపంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు మ్యాప్ చేయాలని అన్నారు. ఒకే రోజు అధిక సంఖ్యలో రైతులు పత్తి తీసుకుని రాకుండా జాగ్రత్త వహించాలని రైతులకు జిన్నింగ్ మిల్లుల సామర్థ్యం ప్రకారం టోకెన్లు జారీ చేయాలని అన్నారు. పత్తి తరలింపు కోసం అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు పత్తి పంట తేమ శాతం పై కర పత్రాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అగ్ని ప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే కప్పాస్ కిసాన్ ఆప్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని, అలాగే పత్తి అమ్ముకొని కి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, జిల్లా తూనికల కొలతల అధికారి , మార్కెట్ కార్యదర్శులు, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చక్కెర ఫ్యాక్టరీ నీ తిరిగి పునః ప్రారంభిస్తాం

### చెరుకు రైతులతో కలిసి ఏర్పాటు చేసిన ముఖముఖి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి

**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 26:**
మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో నిజాం చెక్కెర కర్మాగా రాన్ని శుక్రవారం రోజున రాష్ట్ర సం క్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆ ది శ్రీనివాస్,ప్రిన్సిపుల్ సెక్రటరీ ర ఘునందన్ రావు మరియు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్,మాజీ మంత్రి జీ వన్ రెడ్డి ,ఎమ్మెల్యే సంజయ్ కుమా ర్ మరియు అధికారులు నాయకు లతో కలిసి సందర్శించారు. అనం తరం స్థానికంగా ఉన్న ఫంక్షన్ హా ల్లో చెరుకు రైతులతో కలిసి ఏర్పా టు చేసిన ముఖముఖి కార్యక్రమం లో పాల్గొని



పలువురు రైతుల అభి ప్రాయాలను అడిగి తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడుతూచెరుకు రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చె విధానంగా ము త్యం పేట చెక్కెర కర్మాగారాన్ని సం దర్శించడం జరిగిందని,ముత్యపేట చెరుకు రైతులు తమ కర్మాగారాన్ని తెరిపించాలని పెద్ద ఎత్తున రాహు ల్ గాంధీ పాదయాత్రలో పాల్గొని వారికి విన్నవించడం జరిగిందని, ప్రతి పక్షంలో ఉన్నపుడు ఈ చెక్క ర కర్మాగారాన్నీ తిరిగి తెరిపిస్తామ ని హామీ ఇవ్వడం జరిగిందని, దా నికి అనుగుణంగా ఈ ఫ్యాక్టరీకి చెం దిన సుమారు 172 కోట్లకు పైగా బ కాయిలను ప్రభుత్వం చెల్లించడం జరిగిందని,నేరుగా రైతుల నుండే చెరుకును సేకరించి దాని నుండి చె క్కెర ఉత్పత్తి చేయాలన్నది ముఖ్య మంత్రి ఆలోచన అని,చెరుకు రై తుల సీడ్ గురించి,మద్దతుదర గు రించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రత్యేకంగా చర్య లు తీసుకోవడం జరుగుతుంద ని,ఇక్కడి రైతులు ఇచ్చిన ప్రతి అ భిప్రాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు

# మగువ బ్యూటీ పార్లర్ - సౌందర్యానికి కొత్త నిర్వచనం

### చిన్న తరహా వ్యాపారాలు మహిళలకు ఆర్థిక బలాన్ని చేకూరుస్తాయి తహసిల్దార్ వాసంతి



**అక్షరవేదం ప్రతినిధి:పెద్దపల్లి సెప్టెంబర్ 26:**
కమాన్‌పూర్ మండల కేంద్రంలో మగువా బ్యూటీ పార్లర్ అండ్ బోటెక్ ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్, మండల తహసిల్దార్ వాసంతి, ఏపీఏం పద్మల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వాసంతి మాట్లాడుతూ, "నేటి సమాజంలో మహిళలు ప్రతి రంగంలో ముందుకు సాగుతున్నారని బ్యూటీ పార్లర్ వంటి చిన్నతరహా వ్యాపారాలు మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కలిగించడమే కాకుండా, సమాజంలో వారి స్థానాన్ని బలపరిచే అవకాశాలను కలిగిస్తాయని తెలిపారు ఈ సందర్భంగా నిర్వాహకురాలు పడాల గంగా గౌడును ధైర్యంతో ముందడుగు వేసి నందుకు తహసిల్దార్ వాసంతి అభినందించారు . ప్రతి మహిళ శక్తి స్వరూపమేనని, ధైర్యంగా ముందడుగు వేసినప్పుడు సమాజంలో మార్పు సాధ్యమవుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్.ఎస్.అన్వర్ కొనియాడారు.మహిళల ఆర్థిక స్వావలంబనకు వృత్తిపరమైన అవకాశాలు దోహదపడతాయని కమాన్‌పూర్ మండల ఏపీఏం పద్మ పేర్కొన్నారు. గృహిణిగా ఇంటి పనులకే పరిమితమైన మహిళలు,నేడు స్వయం సహాయక సంఘాల శిక్షణలను సద్వినియోగం చేసుకుంటూ వివిధ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ ఉపాధిని, స్వావలంబనగా సాధిస్తారని ఏటీఎం పద్మ తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల ప్రతినిధులు,మహిళలు పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం

### ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి, సెప్టెంబర్ -26:**
వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ -1 ఉద్యోగం సాధించిన జైపూర్ మండల వాసి దుర్గం శ్రీరాం కుమార్

**అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ గా ఎంపిక.**
**ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా పనిచేస్తు నాలుగవ ప్రభుత్వం ఉద్యోగం గా ఎక్సైజ్ సూపరిటెండెంట గా సాధించాడు.**



**అక్షర వేదం, జైపూర్,సెప్టెంబర్ 26**
బుధవారం రాత్రి ప్రకటించిన గ్రూప్ 1 పరీక్ష ఫలితాల్లో స్టేట్ (168) ర్యాంకు సాధించి (ఏ ఈ స్) (డిఎస్పీ క్యాడర్)మంచి మార్కులు సాధించి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ ఉద్యోగం సాధించాడు. గ్రూప్ -1 స్థాయి ఉద్యోగం పొందడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు.మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు దుర్గం దుర్గయ్య లక్ష్మి దంపతుల కుమారుడు దుర్గం శ్రీరాం కుమార్ ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ అనుమతి ఇవ్వడంతో ప్రకటించిన టీజీపీఎస్సీ ఫలితాల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ పోస్ట్ కి సెలెక్ట్ కావడం జరిగింది. శ్రీరాం కుమార్ జైపూర్ మండలం ఇందారం లోని శ్రీనివాస హై స్కూల్లో 7వ తరగతి వరకు చదవగా తరువాత 10 గా తరగతి వరంగల్ ఏకశిల హై స్కూల్ లో 577 మార్కులు సాధించాడు తరువాత బాసర ట్రిపుల్ ఐటి లో ఈసీఈ చదివాడు . ఆ తరువాత సాఫ్ట్ వేర్ వైపు వెళ్ళకుండా ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రిపేర్ అవుతూ 2014 లో ఎస్బీఐ బ్యాంకు లో క్లర్క్ ఉద్యోగం చేశాడు .తరువాత సింగరేణి లో క్లర్క్ ఉద్యోగం సాధించాడు. తరువాత 2019 లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా ఉద్యోగం సంపాదించాడు. ప్రస్తుతం ములుగు జిల్లా తడ్వాయి డివిజన్ పరిధిలో లింగాల రేంజ్ ఆఫీసర్ గా పని చేస్తూ కలెక్టర్ కావాలి అనే లక్ష్యంతో సివిల్స్ ప్రిపేర్ అవుతూ ఇటీవల జరిగిన గ్రూప్ 1 పరీక్ష ఫలితాల్లో స్టేట్ (168) ర్యాంకు సాధించి (ఏ ఈ స్) (డిఎస్పీ క్యాడర్)మంచి మార్కులు సాధించి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ ఉద్యోగం కి ఎంపిక అయ్యాడు.

## టేకుమట్ల గ్రామంలో మంచిర్యాల్ సోనీ జ్యువెలర్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**అక్షర వేదం,జైపూర్,సెప్టెంబర్ 26**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో మంచిర్యాల సోనీ జ్యువెలర్స్ వారు బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి టేకుమట్ల ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సోనీ జ్యువెలర్స్ వారు మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయాలు గౌరవిస్తున్నారు. ఈ బతుకమ్మ అనేది ఆడపడుచులు అందరూ ఒకే దగ్గర చేరి సంతోషంగా జరుపుకునే పండుగ గనుక ఊరు అంతా ఏకమై ఒకే దగ్గర ఆడాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## సౌభాగ్యలక్ష్మి అలంకారంలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు



**అక్షర వేదం/వరంగల్ జిల్లా, వెంకటేశ్వర పల్లి:- సెప్టెంబర్ 26.**
స్వయంవ్యక్త శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం (సన్నూరు)లో నిర్వహిస్తున్న శ్రీ మహాలక్ష్మి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున సౌభాగ్య లక్ష్మిగా అమ్మవారు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తల మండలి,ఆలయ అభివృద్ధి కమిటి,ఆలయ అనువంశిక పూజారులు, వికాస తరంగిణి సభ్యులు,సన్నూరు సేవకుల బృందం తదితరులంతా పాల్గొన్నారు. అమ్మవారిని మెరూన్ రంగు గల పట్టువస్త్రంతో అలంకరించి పొంగలి ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.

## రామారావు పేట లో దుర్గామాత కుంకుమ పూజ



**అక్షర వేదం, జైపూర్, సెప్టెంబర్ 26**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రామారావ్ పేట హనుమాన్ గుడి వద్ద దుర్గామాత నవరాత్రులలో భాగంగా శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దుర్గామాత మండలి హనుమాన్ టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. కమిటీ ఆధ్వర్యంలో ఉచితంగా కుంకుమ పూజకు సంబంధించిన సామాగ్రిని మహిళలకు ఇవ్వడం జరిగింది. గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేశారు.అర్చకులు విశ్వబ్రహ్మ సంపత్ పూజ నిర్వహించి అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దీవించారు. ఈ కార్యక్రమాన్ని హనుమాన్ మండలి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొని కుంకుమ పూజ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

## ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు





**అక్షర వేదం ప్రతినిధి:కమాన్ పూర్ సెప్టెంబర్ 26:**
కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వీరనారిచాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గం అధ్యక్షుడు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో BRS పార్టీ కమాన్ పూర్ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ AMC కమాన్ పూర్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు జలపల్లి మాజీ ఉపసర్పంచ్ సాయికుమార్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనవేన భూమయ్య జూలపల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు దేవేందర్ పాల్గొన్నారు.......... రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.అధ్యక్షులు జంగపల్లి వెంకటేశం ఉపాధ్యక్షులు ఎల్లయ్య, కనకయ్య, చిన్న రవి, అజయ్, సారయ్య, కొమురయ్య, అనిల్, నాగరాజు, తిరుపతి, వెంకటేష్ ,లక్ష్మణ్ ,సతీష్, పెనుగొండ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా అవార్డు అందుకున్న సతీష్ ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు.



**అక్షర వేదం ప్రతినిధి:కమాన్ పూర్ సెప్టెంబర్ 26:**
కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారగోని సతీష్ గౌడ్ కు ఇటీవల సామాజిక సేవకు గుర్తింపుగా మథర్ థేరిస్సా అవార్డు అందుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సయ్యద్ సయీద్ అన్వర్, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, ముస్తాక్, అంబీరు శ్రీనివాస్, రంగు సత్యనారాయణ గౌడ్,ఎం. ఏ రఫీక్, నగునూరి నర్సయ్య గౌడ్, అనవేన లక్ష్మీరాజం, జంగపల్లి శ్రీనివాస్, చింతపండు మధు, చాట్ల గట్టయ్యలు పాల్గొన్నారు.

## మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక : సీపీ అంబర్ కిషోర్ ఝా



**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్ 26**
తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, అధికారులు, సిబ్బంది ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. సీపీ మాట్లాడుతూ.. పెత్తందార్ల దురాగతాలను, ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని సీపీ అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ , ఏ ఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లు భీమేష్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించడానికి బిజెపి కట్టుబడి ఉంది

**చెరుకు రైతుల ప్రయోజనాలే ముఖ్యం**
**బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు**



**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 26:**
ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీని తెరి పించడానికి బిజెపి కట్టుబడి ఉంది అని రైతుల ప్రయోజనాలే ముఖ్య మని చెరుకు రైతులు కాపాడుకోవా ల్సిన బాధ్యత మనందరి పైన ఉ న్నదని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు. ఆ యన మాట్లాడుతూ కోరుట్ల నియో జకవర్గంలో చెరుకు రైతులకు పెద్ద దిక్కుగా ఉన్నటువంటి నిజాం షుగ ర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి అప్పు డు మా ఆధ్వర్యం లో 2014లో 10 00 మందితో మహాధర్నా నిర్వహిం చమని ఆయన అన్నారు. 2019 లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ షుగర్ ఫ్యాక్టరీలను తెరి పించాలని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ నుంచి బోధన్ చక్కెర కర్మా గారం వరకు పాదయాత్ర చేశామని అన్నారు.చెరుకు రైతుల ప్రయోజ నార్ధం భారతీయ జనతా పార్టీ ఎ ప్పుడు కట్టుబడి ఉన్నదని రైతుల శ్రేయస్సును భారతీయ జనతా పా ర్టీ ఎప్పుడు కోరుకుంటుందని డాక్ట ర్ రఘు అన్నారు. ముత్యంపేట చ క్కెర కర్మాగారం ని తెరిపించడం వ ల్ల ఎన్నో కుటుంబాలు బాగుపడతా యని, ముత్యంపేట చక్కెర కర్మా గారం చైర్మన్ కూడా కోరుట్ల నియో జకవర్గ రైతు బిడ్డకే ఇవ్వాలని భార తీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకు లు డాక్టర్ అన్నారు.

## ఘనంగా మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఆయుధపూజ





**అక్షర వేదం:సెప్టెంబర్ 26,రామగిరి.**
మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆయుధపూజ నిర్వహించారు. పూజారి విజయసారధి వేద మంత్రోచ్చారణల నడుమ కళాశాల ప్రిన్స్ పాల్ బి.విష్ణువర్ధన్,వైస్ ప్రిన్స్ పాల్ ఎం.ఉదయ్ కుమార్ లు కళాశాలా ఆవరణలోని సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్,డిప్యూటీ రిజిస్ట్రార్ కార్యాలయాలు, లైబ్రరీ ,ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్లతో పాటు ల్యాబ్ లు,బ్రాంచ్ ల్లో ఆయుధపూజ ఘనంగా జరిగింది.కళాశాలలోని టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ కు తీర్ధప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్,జూనియర్ అసిస్టెంట్లు విజయ్ పాల్, సుప్రియ,ఒప్పంద సహాయ అధ్యాపకులు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు,హౌజ్ కీపింగ్ సిబ్బంది, సెక్యూరిటీ పాల్గొన్నారు.

## జల్ సంచయ్,భాగిదరీ అవార్డు కు దక్షిణ భారత దేశం నుండి మంచిర్యాల జిల్లా అవార్డుకు ఎంపిక



**అక్షర వేదం, మంచిర్యాల, సెప్టెంబర్ 26**
జల సంరక్షణలో మంచిర్యాల జిల్లా కేంద్ర అవార్డుకు టీజిఈ జేఏసీ ఎంపికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానించిన చైర్మన్ శ్రీ గడియారం శ్రీహరి.
జల సంరక్షణలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన జాతీయ జల్ సంచయ్, జల్ భాగిదరీ అవార్డు కు దక్షిణ భారత దేశం నుండి మంచిర్యాల జిల్లా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, దీనికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ టీజీజాక్ తరఫున అభినందిస్తూ వారికి పూల మొక్క బహుకరించి శాలువా తో సన్మానించినట్లు చైర్మన్ గడియారం శ్రీహరి తెలిపారు.
ఇదే సందర్భంగా ఆదివారం రోజున టీజీజాక్ రాష్ట్ర చైర్మన్, టీ ఎన్ గోస్ యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్ ఆధ్వర్యంలో జరగబోయే మంచిర్యాల పట్టణ యూనిట్ టీఎన్జీవోస్ యూనియన్ భవనం శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని జిల్లా కలెక్టర్ కోరినట్లు, అదే రోజున సాయంత్రం 5.00 గంటలకు టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే బతుకమ్మ పండుగ సంబరాలకు కలెక్టర్ సతీసమేతంగా తప్పకుండా హాజరు కావాలని ఆహ్వానించినట్లు శ్రీహరి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు, కేంద్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు జాడి రామ్ కుమార్, తంగళ్లపల్లి తిరుపతి, రాజేందర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నాగుల గోపాల్, అజయ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి సునీత,కార్యవర్గ సభ్యులు విజయ, అశోక్, గంగారం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం



**అక్షర వేదం/ మల్లాపూర్ సెప్టెంబర్ 26.**
మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో రజక సంఘము ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు చిట్యాల ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ఆమె ధైర్యాన్ని, వీరత్వాన్ని, రైతుకూలీల కోసం చేసిన పోరాటాన్ని ఘనంగా స్మరించారు. చాకలి ఐలమ్మ కేవలం ఒక మహిళ మాత్రమే కాదు, తెలంగాణ ఉద్యమ చరిత్రలో అజరామరమైన శక్తి అనినల్గొండలోని పోరాటాల్లో ఆమె చూపిన ధైర్యం, అన్యాయానికి వ్యతిరేకంగా చేసిన నిరసనలు మనందరికీ స్ఫూర్తినిస్తయన్నారు. ఆమె తెలంగాణ మహిళల ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని సమాజంలో న్యాయం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన ఆమె పోరాటాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలి అనిచాకలి ఐలమ్మ గారి స్ఫూర్తి తరతరాలకు వెలుగునిస్తుందని ఆమె జయంతి సందర్భంగా మనమందరం ఆమె చూపిన మార్గంలో నడువాలని, భవిష్యత్ తరాలకు ఆమె స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలోజెల్ల ప్రసాద్. దులూరి ప్రభాకర్. రజక సంఘము అధ్యక్షులు మోరపాక గణేష్ అవుట్ల లక్ష్మి నర్సయ్య. నాయకులు బండపెల్లి నర్సయ్య. మోరపాక ధర్మరాజు. అవుట్ల శోమేష్. మోరపాక నర్సయ్య. తుక్కన్న. రజక సంఘసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు కొడుకులను చంపిన తల్లిని అరెస్ట్ చేసిన పోలీసులు..

-వివరాలు వెల్లడించిన
మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య



**అక్షర వేదం/ కేసముద్రం,నారాయణపురం గ్రామం:- సెప్టెంబర్ 26. మహబూబాబాద్ జిల్లా**
కేసముద్రం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పందుల శిరీష, ఆమె భర్త తనని పట్టించుకోవడంలేదని, ఇతరులతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడని అనుమానిస్తూ, తన యొక్క ముగ్గురు పిల్లలను తన దగ్గరకి రాకుండా తన అత్త మామల వద్దనే ఉంచుతున్నాడనే ఆగ్రహంతో, తాను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. తాను చనిపోతే తన పిల్లలు ఆగం అవుతారని, తన పిల్లలను చంపి, తర్వాత తాను చనిపోదామని నిర్ధారించుకొని అందులో బాగంగా మూడవ సంతానంగా జన్మించిన కొడుకు నిహాల్, 2 సం.లు, ను తేది 15.01.2025 రోజున నీటి సంపు లో పడేసి చంపింది. తర్వాత తేది 24.09.2025 రోజున ఇంట్లో ఎవరు లేనిది చూసి తన పెద్ద కొడుకు మనీష్ కుమార్, 5 సం.లు ను నైలాన్ దారం (నాడ) మనీష్ యొక్క మెడకు చుట్టి అతనికి ఊపిరి ఆడకుండా చేసి చంపింది. అనుమానాస్పద మృతిగా కేసముద్రం ఎస్సై జి మురళీధర్ రాజ్ కేసు నమోదు చేసి విచారణ జరపగా.., తాను చేసిన నేరాన్నీ ఒప్పుకుంది. ఆమెను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య తెలిపారు.

# ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

- 2 లక్షల 50 వేల చెక్కు అందజేత

**అక్షర వేదం ప్రతినిధి.కమాన్ పూర్ సెప్టెంబర్ 26:**


తెలంగాణ రాష్ట్ర ఐటి & పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన గుమ్మడి సాయి చరణ్ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 50 వేల LOC మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. 2 లక్షల 50 వేల LOC మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు గారికి... వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ కోదండ రామాలయం కొత్తూరు గ్రామం
## సెప్టెంబర్ 26. మం:ఇల్లందుబీభద్రాద్రి కొత్తగూడెం జిల్లా
## (తేది:22/09/2025 సోమవారం నుండి 02/10/2025 గురువారం వరకు )
## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**బాలా త్రిపుర**
**చీర ఆరెంజ్**
నైవేద్యం తీపి బూంది
22/09/2025 సోమవారం
**చీర: ఆరెంజ్**
నైవేద్యం:తీపి బూంది, శనగలు
**గాయత్రి దేవి**
23/09/2025 మంగళవారం
**చీర బ్లూ ,రెడ్**
నైవేద్యం పులిహోర, అల్లపు గారెలు
**అన్నపూర్ణ**
24/09/2025 బుధవారం
**చీర పసుపు**
నైవేద్యం కట్టే పొంగలి ,దద్దోజనం
**కాత్యాయని**
25/09/2025 గురువారం
చీర ఎరుపు
నైవేద్యం బెల్లమన్నం, ముద్దపప్పు అన్నం
**మహాలక్ష్మి**
26/09/2025 శుక్రవారం
**చీర గులాబి**
నైవేద్యం క్షీరాన్నం, బెల్లమన్నం
**లలితా దేవి**
27/09/2025 శనివారం
**చీర గోల్డ్ గ్రీన్**
నైవేద్యం పులిహోర పెసర బూరెలు
**మహా చండీ**
28/09/2025 ఆదివారం
**చీర ఎరుపు**
నైవేద్యం లడ్డు ప్రసాదం
**సరస్వతీ దేవి**
29/09/2025 సోమవారం
**చీర తెలుపు**
నైవేద్యం అటుకులు, బెల్లం, కొబ్బరి
**దుర్గాదేవి**
30/09/2025 మంగళవారం
**చీర ఎరుపు**
నైవేద్యం పులిహోర, నిమ్మరసం
**మహిషాసుర**
01/10/2025 బుధవారం
చీర ఎరుపు నైవేద్యం పులిహోర గారెలు పానకం
**రాజరాజేశ్వరి**




02/10/2025 గురువారం
**చీర గ్రీన్**
నైవేద్యం పులిహోర గారెలు
ప్రతిరోజు జరిగే పూజ మరియు నైవేద్యాధి కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని, అమ్మవారి కటాక్షాన్ని పొందగలరు.
భగవద్దాసుడు
రామానుజపురం కిషన్ (ఆలయ అర్చకులు)

# నేటి నడక ఆయనది రేపటి గెలుపు మనందరిది.

- "ప్రజల ఆశల పునాదుల నిధి జననేత డాక్టర్ వివేక్ "
- "సేవలో స్ఫూర్తి, పోరాటంలో ప్రేరణ డాక్టర్ వివేక్ కథనం"

**అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా :- సెప్టెంబర్ 26.**

- **"నేటి అడుగులు రేపటి చరిత్ర ప్రజల నేత డాక్టర్ వివేక్"**

జననేత డాక్టర్ వివేక్ అడుగులు నేటి సమాజాన్ని కదిలిస్తే, రేపటి తరాల విజయానికి పునాదులుగా నిలుస్తున్నాయి. ప్రతి గ్రామ వీధిలో ఆయన నడక ఒక ఆశగా మారింది. పేదల ఇళ్ల వద్ద ఆయన అడుగులు వేయగానే ఆవేదనలు కరిగిపోతున్నాయి. అనాథలు, దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల చూపే మమకారం ఆయనను అపూర్వ నాయకుడిగా నిలబెట్టింది. ఆయన నడిచే మార్గం కేవలం గెలుపుకోసం కాదు, సమాజం మొత్తం అభివృద్ధి కోసం. విద్యార్థుల కళ్లలో వెలుగులు నింపడం, రైతు చెమటకు గౌరవం చేకూర్చడం, కూలి కష్టజీవుల చేతికి ఆత్మవిశ్వాసం ఇవ్వడం ఆయన గెలుపు లక్ష్యం. రేపు ఆయన పోరాటం వల్లే పేదల గూటికి వెలుగు చేరుతుందని ప్రజలు నమ్మకం పెంచుకుంటున్నారు.

**నేటి మాట అయినది రేపటి బాట మనందరిది.**

డాక్టర్ వివేక్ మాటలు కేవలం వచనాలు కావుబీ అవి ప్రజలకు మార్గదర్శకాలు. ఆయన పలికిన ప్రతి వాక్యం వంచిత వర్గాలకు బలం, విద్యార్థులకు దారి, రైతులకు




ధైర్యం, మహిళలకు గౌరవం.
ఆయన చెప్పే ఒక్క మాటే రేపటి బాటను నిర్దేశిస్తోంది. "సమానత్వం లేకపోతే సమాజం బలపడదు" అని ఆయన నమ్మకం. ఆయన మాటల్లో సమాజానికి అవసరమైన మార్పు దాగి ఉంది. ప్రతి సభలో ఆయన గళం వినిపిస్తే, అక్కడి ప్రజలలో కొత్త జోష్, కొత్త దిశ పుడుతోంది. అందుకే ప్రజలు చెబుతున్నారు ు డాక్టర్ వివేక్ నేటి మాట రేపటి తరాల కోసం బాటమార్గం.

**నేటి చూపు అయినది రేపటి చరిత్ర మనందరిది.**

డాక్టర్ వివేక్ చూపు కేవలం నేటి సమస్యలకే పరిమితం కాదు. ఆయన చూపే దిశలో రేపటి చరిత్ర రాయబడుతోంది. పేద విద్యార్థి చదువుకి తపన పడితే, ఆయన చూపే సహాయం ఆ విద్యార్థిని భవిష్యత్తు చరిత్రలో ఒక స్థానంలో నిలబెడుతోంది.
గ్రామీణ రైతు ఆత్మహత్యలు ఆగిపోవాలి అన్న దృష్టి ఆయనది. బడుగు జనాల కడుపు నిండాలని అన్నది ఆయన చూపు. రేపటి చరిత్రలో ఆయనను "ప్రజల ఆశల చరిత్రకర్త"గా లిఖించాల్సిందే. ఎందుకంటే ఆయన చూపే మార్గదర్శనం, ఆయన చూపే ప్రేమే రేపటి సమాజానికి మూలస్తంభం.

**నేటి పోరాటం అయినది రేపటి ఫలితం మనందరిది.**

డాక్టర్ వివేక్ పోరాటం రోజువారీ కష్టాలకు పరిష్కారం చూపడం కోసం కాదు, దీర్ఘకాల భవిష్యత్తు కోసం. ఆయన ప్రతి ఆందోళన, ప్రతి సభ, ప్రతి పాదయాత్ర ు ఇవన్నీ రేపటి తరాల కోసం చేస్తున్న అజరామరమైన పోరాటాలు.
సమాజంలో అసమానతలను తొలగించేందుకు ఆయన శక్తినంతా వినియోగిస్తున్నారు. ఈ రోజు ఆయన పోరాటం కారణంగా పాఠశాలలో చిన్నారి పుస్తకం చదువుతుంది, రైతు పొలంలో ఆనందంగా చెమట కక్కుతాడు, కూలి పనిమనిషి గౌరవంగా జీవిస్తుంది. రేపటి ఫలితం ఆయన నిరంతర పోరాటానికే సాక్ష్యం.

**నేటి ఆరాటం అయినది రేపటి ఆకలి తీరేది మనందరిది**


ఆకలి కేకలు సమాజాన్ని చీల్చకూడదని ఆయన ఆరాటం. నేటి పిల్లవాడు ఆకలితో నిద్రపోకూడదని, రేపటి యువకుడు నిరుద్యోగంతో విలవిలలాడకూడదని ఆయన కృషి.
డాక్టర్ వివేక్ అన్న ప్రతి పేద కుటుంబంలో అన్నం గిన్నె నిండాలని కలగంటున్నారు. రేషన్ సక్రమంగా అందాలని, రైతుల ఉత్పత్తికి న్యాయం జరగాలని, పేద విద్యార్థుల చదువుకు సహాయం దొరకాలని ఆయన పోరాటం కొనసాగుతోంది.
ఆయన నేటి ఆరాటమే రేపటి ఆకలి తీరుస్తుందని ప్రజల విశ్వాసం. "పేదల ఆకలి ఆపిన వాడే నిజమైన నాయకుడు" అని చరిత్ర చెబితే, ఆ చరిత్రలో డాక్టర్ వివేక్ పేరు స్వర్ణాక్షరాలతో రాయబడనిది కాదు.

# పేదల భరోసాగా - ముఖ్యమంత్రి సహాయనిధి

**అక్షర వేదం/దంతాలపల్లి మండలం,వాల్యతండ:- సెప్టెంబర్ 26.**



పేద మరియు మధ్యతరగతి వర్గాలకు వైద్య సహాయం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరంతర కృషి చేస్తోంది.
ఈ దిశగా, డోర్నకల్ నియోజకవర్గ ప్రభుత్వ విప్ & ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ ప్రత్యేక ప్రయత్నాలతో, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం దంతాలపల్లి మండలం వాల్య తండాకు చెందిన బర్మావతి మంగతి వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు) మంజూరయ్యాయి. ఈ ఆర్థిక సహకారంతో బర్మావతి మంగతి హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఆసుపత్రిలో అవసరమైన చికిత్స పొందనున్నారు. పేదల సంక్షేమం కోసం ఈ పథకం నిరంతరంగా పనిచేస్తుండటం పట్ల, అలాగే సత్వర చర్యలు తీసుకుని సహాయం అందించిన డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ కి స్థానిక ప్రజలు మరియు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, మరో ఎల్‌ఓసీ (లెటర్ అప్ క్రెడిట్) కూడా అందించామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ వెల్లడించారు.


VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.10369/CMRF-LOC/2025, Dated:24-09-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI Dr.RAM CHANDER NAIK JATOTH, Hon'ble MLA DORNAKAL - GOVT WHIP, dt.:23-09-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of BARMAVATH MANGTHI, S/O B BHEEMA, C57, VALYA THANDA, DANTHALAPALLE, MAHABUBABAD, MAHABUBABAD to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.**2,50,000/-**(**Rupees Two Lakh Fifty Thousand Only**) to undergo CRANIOTOMY AND CLIPPING .

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,
(Vemula Srinivasulu)

Copy to:
SRI Dr.RAM CHANDER NAIK JATOTH,
Hon'ble MLA DORNAKAL - GOVT WHIP
Copy to:
BARMAVATH MANGTHI,
S/O B BHEEMA,
C57, VALYA THANDA, DANTHALAPALLE,
MAHABUBABAD, MAHABUBABAD

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# అన్ని దానాలలో అన్నదానం గొప్పది.

మరిపెడ తహశీల్దార్ కృష్ణవేణి



**అక్షర వేదం/మరిపెడ :-సెప్టెంబర్ 26.**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ శివాలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదానం కార్యక్రమం ఘనంగా జరిగింది. కమిటీ ఆధ్వర్యంలో గంధసిరి లింగమూర్తి, ఉపేంద్రలు దాతలుగా ఈ మహాదానానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా మరిపెడ తహాశీల్దార్ కృష్ణవేణి మాట్లాడుతూ. అన్ని దానాలలో అన్నదానం గొప్పది. సనాతన ధర్మంలో అన్నదానానికి విశిష్ట స్థానం ఉంది. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలి అని సూచించారు. ఆలయ అర్చకులు పాకాల సంతోష్ శర్మ మాట్లాడుతూ శుక్రవారం మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ విశేష పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలి అని. కోరారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ శరత్ చంద్ర, గంట్ల మహిపాల్ రెడ్డి, ఉప్పల సతీష్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, రేఖ రమేష్, గుండగాని నరేష్, సుందర్, రమేష్, హరీష్, స్టాలిన్, మహేష్, చంద్రయ్య, చరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కూలీలకు లక్షలాది రూపాయల పెండింగ్ బిల్లులు నిలిచిపోయాయని వెంటనే చెల్లించి కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య**
**- మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్**



**అక్షర వేదం /మరిపెడ :-సెప్టెంబర్ 26.**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించి ఉపాధి కూలీలను ఆదుకోవాలని సిపిఎం మహబూబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున సిపిఎం ఎల్లంపేట గ్రామ జనరల్ బాడీ సమావేశం అల్వాల పురుషోత్తం అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ ఎల్లంపేట గ్రామంలో ఏప్రిల్ మాసంలో చేసిన ఉపాధి కూలీలకు రెండు వారాల నుండి నాలుగు వారాల డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నది కాలయాపన చేస్తుందని పనులు చేసి ఐదు నెలలు దాటిన కూలీలకు డబ్బులు చెల్లించ కుండా కూలీలను అవస్థల గురిచేస్తుందని వారన్నారు. అదేవిధంగా మరిపెడ మండల వ్యాప్తంగా వేల సంఖ్యలో కూలీలకు లక్షలాది రూపాయల పెండింగ్ బిల్లులు నిలిచిపోయాయని వెంటనే చెల్లించి కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉపాధి కూలీలు సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు .అదేవిధంగా గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలు సైడ్ డ్రైనేజీ వ్యవస్థను వీధిలైట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు బాణాల రాజన్న శాఖ కార్యదర్శి తాడూరు వీరేంకులు సిపిఎం గ్రామ నాయకులు అల్వాల పురుషోత్తం చినబోయిన లాలయ్య అలవాల కొమరయ్య తాడూరి యాకయ్య సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ఇ జి ఎస్ డైరెక్టర్ కి సన్మానం



**అక్షర వేదం / కాటారం, సెప్టెంబర్ 26**
జిల్లా అధ్యక్షులు ఎస్సీ విభాగం దండు రమేష్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామి పతకం ఇ జి ఎస్ డైరెక్టర్గా పదవీ స్వీకరించిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకముగా కలిసి ఘనంగా సన్మానం చేసి బుకే అందించి శు భాకాంక్షలు తెలిపిన కాటారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల రమేష్ ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు.

## పురాతన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు



**అక్షర వేదం /మంథని ,సెప్టెంబర్26:**
మంథని పట్టణంలోని పురాతన దేవాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం రోజున ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని తొమ్మిది రోజులపాటు నిరవధికంగా జరుగుతున్న భజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మారుపాక ప్రశాంత్,ఆలయ సేవకులు అవధానుల శ్రీనివాస్,మారుపాక నటరాజ్ లు మంత్రిని శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు తీసుకొని,లలితా దేవి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన హెూమగుండం కార్యక్రమంలో పాల్గొన్నారు.సీతారామ సేవా సదన్ అధ్యక్షులు కర్నే హరిబాబు,నిర్వాహకులు నల్లగొండ హరి,మంత్రిని సన్మానించారు.షిరిడి సాయిబాబా దేవాలయంలో సాయిబాబాను దర్శించుకున్న తర్వాత ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్,ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహావాది జలజ,సత్యనారాయణ, మంత్రిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథనిలో దైవ కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనందం కలిగిస్తుందన్నారు.ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో తృప్తినిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా,సుఖ,శాంతులతో జీవించాలని కోరుకున్నారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం తన ధర్మం అన్నారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి వెంట మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## మంథనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పేరెంట్స్ సమావేశం




**అక్షర వేదం/మంథని, సెప్టెంబర్26:**
ఇంటర్ బోర్డ్ కమీషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు మంథనిలో ప్రభుత్వ జూనియర్ బాలికల,బాలుర కళాశాలల్లో పేరెంట్స్ టీచర్ సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలో విద్యార్థులు సాధించిన ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ కళాశాలల్లో ముఖ గుర్తింపు ఆధారంగా హాజరు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్తి కళాశాలకు వచ్చే విషయం తల్లిదండ్రుల సెల్ ఫోన్లకు మెసేజ్ రూపంలో సమాచారం వస్తుందన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను రెగ్యులర్ గా కళాశాలకు పంపిస్తే అత్యుత్తమ ఫలితాలు సాధించే అవకాశము ఉందన్నారు. టీనేజ్ లో పిల్లలు సెల్ ఫోన్లు వినియోగించే విధానం గమనిస్తూ ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు వారి పిల్లలు చదువు గురించి సంబంధిత అధ్యాపకులతో ఎప్పటికప్పుడు చర్చించాలన్నారు. ఈ సమావేశం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం,ఉషా,అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పిఓ లకు శిక్షణ



**అక్షర వేదం/ ధర్మారం:**
పెద్దపెల్లి జిల్లా ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం ప్రి సైన్డింగ్ అధికారుల (పిఓ) లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థలు ఎన్నికలు 2025 అంశంపై ధర్మారం,ఎలిగేడు జూలపల్లి మండలాల్లోని 252 మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డి ఎల్ పి ఓ వి వేణుగోపాల్, ఎంపీడీవో ఆయనల ప్రవీణ్ కుమార్ ఎం ఈఓ పోతు ప్రభాకర్ ఎంపీ ఓ కే రాకేష్ ట్రేనర్ ఆప్ ట్రైనీలు (టి ఓ టి)లు కె కృష్ణారెడ్డి, ఎన్ రాజేందర్ రెడ్డి తదితరులు హాజరైనారు

## అమ్మవారి దివ్య ఆశీస్సులతో గ్రామస్తులంతా సుఖసంతోషాలతో ఉండాలి.



**అక్షర వేదం/మహాముత్తారం సెప్టెంబర్26 :**
మహాముత్తారం మండల కేంద్రంలోని టిజిబి బ్యాంకు కాలనీ భక్తులు దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాతను దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. బ్యాంకు కాలనీ వాసులంతా భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఘనంగా పూజలు చేశారు. అమ్మవారి కృపా కటాక్షంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర డిజిపిగా నియమితులైన శ్రీధర్ రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు



అక్షర వేదం/మహబూబాబాద్:- సెప్టెంబర్ 26.
మహబూబాబాద్ జిల్లా తరుపున, తెలిపిన అక్షర వేదం న్యూస్ రిపోర్టర్ మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి గౌని యాదగిరి.

## చాకలి ఐలమ్మ ఆశయలను కొనసాగించాలి

**- జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కురుమిళ్ళ శ్రీనివాస్ నాయి**



అక్షర వేదం/జయశంకర్ భూపాలపల్లి సెప్టెంబర్26:
తెలంగాణ వీర వనిత, పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కురుమిళ్ళ శ్రీనివాస్ నాయి అన్నారు. జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వీరనారి, శ్రామిక పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుర్మిళ శ్రీనివాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హక్కుల కోసం భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి మార్గం చూపారన్నారు. ఆమె ఆశయల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మురాహారి శంకర్ నాయి , ఆర్గనైజర్ పూదారి సుదర్శన్ నాయి , సహ కార్యదర్శి వంగపల్లి గోవర్ధన్ నాయి , గౌరవ సలహాదారులు జంపాల తిరుపతి నాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మణిద్వీప వర్ణన పూజా కార్యక్రమం నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం



**అక్షర వేదం/మంథని,సెప్టెంబర్26:**
మంథనిలో ఆర్యవైశ్య సంఘ మహిళా సంఘం ఆధ్వర్యంలో మణిద్వీప వర్ణన పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 175 మంది మహిళా భక్తులతో తొమ్మిది రకాల ఐటమ్స్ 33 చిట్టి గాజులు,గవ్వలు, గోముఖ చక్రాలు,ముత్యాలు,పగడాలు,తామర గింజలు,శంఖులు గురిజాలు, నల్లపూసలతో మణిద్వీప వర్ణన పూజా కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్మాస్ ప్రభాకర్ పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు ఎల్లంకి వంశీధర్ మహిళ అధ్యక్షురాలు రాచర్ల తిరుమల ఆలయ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు ఓల్లాల సత్యనారాయణ రేపాల ఉమాదేవి పెద్దపెల్లి జిల్లా మహిళ కోశాధికారి రావికంటి రేణుక మహిళా సంఘం సెక్రెటరీ రావికంటి స్వరూప కోశాధికారి ఎల్లంకి రాధిక,రాచర్ల నాగభూషణ్ ఆర్యవైశ్య,మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు..

## అవార్డు గ్రహీత సతీష్ గౌడ్ ను సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**అక్షర వేదం ప్రతినిధి:కమాన్ పూర్ సెప్టెంబర్ 26:**
హైదరాబాద్ రవీంద్రభారతిలో మదర్ థెరిస్సా సేవ స్ఫూర్తి అవార్డుని అందుకున్న కమాన్ పూర్ హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగొని సతీష్ గౌడ్ గారిని సన్మానించిన, కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, AMC మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాజుల సతీష్ ఎలబోయిన రాంమూర్తి తో పాటు జాకీర్ పాల్గొన్నారు.

## పెగడపల్లి లో ఘనంగా శ్రీ లక్ష్మి అమ్మ వారికీ కుంకుమ పూజ



**అక్షర వేదం/ మహా ముత్తారం, సెప్టెంబర్ 26:**
మహ ముత్తారం మండలంలోని పెగడపల్లి లో కొలువు దిరిన శ్రీ దుర్గదేవి శరన్ నవరాత్రులు భాగంగా ఐదవ రోజును పురస్కరించుకొని అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అవతారంలో దర్శనమిచ్చారు.ఇందుగాను దుర్గమాత కమిటీ సభ్యులు భక్తుల తొ ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు.ఇందులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ కారేక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.. ఈ కారేక్రమంలో పాల్గొన్న వారు. అయ్యవారు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు వావిల్ల రవి, వావిల్ల శ్రీకాంత్, వావిల్ల సంజీవ్,వావిల్ల సుమన్,పక్కల రామకృష్ణ,గుండాల అజేయ్,వావిల్ల రానదీర్, వావిల్ల సిధార్థ, తదితరులు ఈ కారేక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ముదిరాజుల ఇలవేల్పు పెద్దమ్మ తల్లి ఆలయంలో ఇతర కులస్తులను సభ్యులుగా ప్రకటించడాన్ని ఖండించిన ఆలయ కమిటీ సభ్యులు



**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్ 26**
గోదావరిఖని ముదిరాజ్ కులస్తుల ఇలవేల్పు శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో కమిటీ చైర్మన్ గా చెప్పుకుంటున్న సబ్బు మల్లయ్య కమిటీకి సంబంధం లేకుండా ఇతర కులస్తులను ఆలయ కమిటీ సలహాదారులుగా ప్రకటించడానికి ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షురాలుగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ గారిని నియమించడం పట్ల ఆలయ కమిటీ స్వాగతిస్తుంది.కమిటీ చైర్మన్ గా విధులు తనతో కావడంలేదని రాజీనామా చేస్తానని బెదిరింపు దోరనికి పాల్పడుతూ.. సమావేశానికి రాకుండా వ్యవహరిస్తున్న సబ్బు మల్లయ్య తీరును ముదిరాజ్ కులస్తులు ఖండించాలని, అక్టోబర్ 8న ఆలయంలో జరిగే సర్వసభ్య కమిటీ సమావేశానికి స్థానిక ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఉపాధ్యక్షులు అప్పరాజు ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు బర్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఈర్ల రాజయ్య, సహాయ కార్యదర్శి పిట్టల ఇస్తారి, తౌడవేన రాజయ్య, ఓదెల రామస్వామి, బోలవేన సాంబయ్య, బొజ్జ ఉప్పలయ్య, రావుల స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అధికారుల బాధ్యత రాహిత్య చర్యలు



**అక్షర వేదం/మంథని,సెప్టెంబర్26:**
మంథని మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు ప్రాంత ప్రజలు మురుగునీటితో ఇబ్బంది పడుతున్నారు.ఏళ్ల తరబడి డ్రైనేజీ వ్యవస్థ లేక వరద నీరు ఇళ్లలోకి చేరి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.వరద నీరు ఇళ్లను చుట్టుముట్టి రోజుల తరబడి నిలువ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతున్నది.మంథని ముత్తారం ప్రధాన రహదారి ఇరుపక్కల గంగాపురి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వరద నీరు ఇళ్లలోకి చేరుతుందని ప్రజలు వాపోతున్నారు.సిమెంటు రోడ్లు వేసి డ్రైనేజీలు నిర్మించకపోవడంతో వర్షపు నీరు ఇళ్ల చుట్టూ చేరి నిలువ ఉంటుంది.మురుగునీరు వల్ల దోమలు వ్యాప్తి చెంది ప్రజలు విష జ్వరాలకు గురవుతున్నారు.మంథని మున్సిపాలిటీలో ఏమాత్రం పట్టింపు లేదా,తాము పన్నులు కట్టడం లేదా అని వారు మున్సిపాలిటీ అధికారులను ప్రశ్నిస్తున్నారు.వర్షాకాలంలో మున్సిపాలిటీ అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించక తమకు ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా డ్రైనేజీలు నిర్మించే వరకు నిలవకుండా చేసే ప్రయత్నించే ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు..

## కూకట్పల్లిలో మకుట డెవలపర్స్ 'మకుట తరంగ' నివాస ప్రాజెక్టు ప్రారంభం




**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (అక్షర వేదం) :**
ప్రముఖ రియల్ ఎ స్టేట్ సంస్థ మకుట డెవలపర్స్ విలాసవంతమైన రెసిడెన్షియల్ ప్రాజెక్టు 'మకుట తరంగ'ను హైదరాబాద్ లోని కూకట్పల్లిలో ప్రారంభించినట్టు మకుట డెవలపర్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ జనార్ధన్ కొంపల్లి, డైరెక్టర్ హర్ష వర్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరవాసులకు ప్రశాంత వాతావరణంలో దీర్ఘకాలిక విలువల మేళవింపుతో రూపుదిద్దుకున్న ఒక ప్రతిష్టాత్మక ల్యాండ్మార్క్ నిలిచేలా ఈ ప్రాజెక్టు ఉంటుందన్నారు. 'తరంగ ప్రాజెక్టు' 2.8 ఎకరాల విస్తీర్ణంలో, ఐడిఎల్ సరస్సు ఎదురుగా అశోక వన్ మాల్ వెనుక నిర్మించబడుతున్నదని తెలిపారు. అతి విలాసవంతమైన ప్రాజెక్టులలో 'తరంగ' అత్యుత్తమమైనదని, ఇది కేవలం ఇళ్లు నిర్మించడమే కాకుండా హైదరాబాద్ లగ్జరీ మార్కెట్లలో కొత్త ప్రమాణాలు సృష్టిస్తుందని తెలిపారు. మొదటి మూడు నెలల్లోనే సుమారు 100 యూనిట్లు అమ్మబడుతాయని తాము భావిస్తున్నామని అన్నారు. వచ్చే ఏడాదిలో మరో రెండు ప్రీమియం ప్రాజెక్టులను ప్రారంభించి, హైఎండ్ రెసిడెన్షియల్ మార్కెట్లో తమ స్థానాన్ని మరింత బలపరచాలని యోచిస్తున్నట్లు చెప్పారు.

# శ్రీ కోదండ రామాలయం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనండి! తరించండి!!

**ఆలయ అర్చకులు రామానుజపురం కిషన్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , ఇల్లందు మండలంలోనిసూదిమల్ల పంచాయితీ పరిధిలోగల కొత్తూరు గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు తేది:22/09/2025 సోమవారం నుండి 02/10/2025 గురువారం వరకు జరుగుచున్నాయి.ఈ ఉత్సవాలలో భాగంగా అమ్మవారు ఒక్కరోజు ఒక్కో అలంకారంతో భక్తులకు దర్శనం ఇస్తారు.బాలాత్రిపుర,గాయత్రిదేవి,అన్నపూర్ణ కాత్యాయనీ, మహాలక్ష్మి, లలితాదేవి,మహాచండీ, సరస్వతి దేవి, దుర్గాదేవి,మహిషాసుర,రాజరాజేశ్వరి తదితర అలంకారాలలో దర్శనమిస్తూ భక్తులను అనుగ్రహించనున్నారు.ప్రతిరోజు జరిగే పూజ మరియు నైవేద్యాధి కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని,అమ్మవారి కటాక్షాన్ని పొందగలరని ఆలయ అర్చకులైన రామానుజపురం కిషన్ గారు ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే అమ్మవారి వద్ద ప్రత్యేకమైన పూజ చేయించుకునేవారు అమ్మవారికి ఇష్టమైన నిత్య నైవేద్యాలు సమర్పించేవారు ముందుగా ఆలయ అర్చకులకు తెలియజేయాలన్నారు.



శ్రీ కోదండ రామాలయంలో అమ్మ వారికి నిత్య పూజలు చేస్తున్న ఆలయ అర్చకస్వామి.




శ్రీ కోదండ రామాలయం ఆలయ అర్చకులు రామానుజపురం కిషన్

# మహిళలకు కేంద్రం శుభవార్త

## ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లకు దరఖాస్తుల స్వీకరణ

**అక్షర వేదం/మరిపెడ కేంద్ర:-సెప్టెంబర్ 26.**
కేంద్ర ప్రభుత్వం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళలకు శుభవార్త చెప్పింది. ఉజ్వల యోజన(పిఎం.యు.వై) కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ కొరకు దరఖాస్తు తీసుకోవడం జరుగుతుంది, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.దరఖాస్తుకు కావలసిన పత్రాలు రేషన్ కార్డు జిరాక్స్
అందులో అందరి ఆధార్ కార్డు జిరాక్స్
వినియోగదారు రాలి ఎకౌంటు జిరాక్స్
ఆఫీస్ దగ్గరకు తీసుకొచ్చి దరఖాస్తు చేసుకోగలరు
గమనిక దీనికి కొత్తగా రేషన్ కార్డు వచ్చిన వారు కూడా అర్హులవుతారు, వారికి ఇదివరకు ఎటువంటి గ్యాస్ కనెక్షన్ లేకపోయినట్లయితే అలాంటి వారికి కూడా వర్తించును దరఖాస్తు కొరకు శ్రీ సాయిరాం ఇండియన్ మరిపెడ గ్యాస్ ఆఫీస్ ను సంప్రదించ గలరు .
08719278282
9908301646

# మహాలక్ష్మి రూపంలో దుర్గమ్మ



**అక్షర వేదం/కురవి మండలం:-సెప్టెంబర్ 26 .**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రంలోని బిల్డింగ్స్ కాలనీలో దుర్గాదేవి మండపంలో నేడు మహాలక్ష్మిదేవి రూపంలో పూజలందుకున్న దుర్గమ్మ తల్లిని దర్శించుకుని పూజాకార్యక్రమాలు నిర్వహించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్-రమాదేవి దంపతులు...

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసిన సుందరం పౌండర్ మాజీ ఎంపీటీసీ బోనాల వెంకట్ స్వామి



**అక్షర వేదం**
కమాన్ పూర్ మండలం నాగారం గ్రామ పంచాయతీ పరిధిలోని SC కాలనీలో నివసిస్తున్న అత్యంత పేద కుటుంబానికి చెందిన అగ్గిమల్ల కిష్టయ్య ఒక్కగానొక్క కుమారుడు అగ్గిమల్ల శ్రీనివాస్ ఈరోజు పొద్దున అనారోగ్యం తో మరణించిన విషయం నాగారం కారోబార్ సతీష్ మరియు పోట్ల శంకరన్న ద్వారా తెలుసుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి తన ఫౌండేషన్ సభ్యుల ద్వారా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం Rs.2000/- రూపాయలు ఆర్థిక సాయం వారి తండ్రి కి అందజేసారు.
ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్ తో పాటు పోట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రుల దుర్గమ్మ ప్రజలందరి ఆకాంక్షలు నెరవేర్చవమ్మా

## పతంజలి యోగా సెంటర్లో ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్రెడ్డి



**షాద్ నగర్,అక్షర వేదం**
పతంజలి యోగా సెంటర్లో మొట్టమొదటిసారిగా నెలకొల్పిన దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. బాలా త్రిపురసుందరి దేవికి వేదపండితులు మంత్రోచ్ఛారణల మధ్య మహాపూజలు నిర్వహించగా, తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్రెడ్డి మాట్లాడుతూ "నవరాత్రులలో వివిధ రూపాలలో ప్రత్యక్షమై భక్తులను అనుగ్రహించే అమ్మవారు కోరికలు తీర్చే కొంగుబంగారమని నమ్మకం. అందరూ సుఖసంతోషాలతో జీవించాలని, ప్రతి ఒక్కరి జీవితం పండుగలా మారాలని అమ్మవారు దీవించాలని మనసారా కోరుకుంటున్నాను" అన్నారు.ఎమ్మెల్సీకి ప్రత్యేక పూజల అనంతరం దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ శాలువాతో సన్మానం చేసింది. ఈ సందర్భంగా ఆయన ఉత్సవ కమిటీకి శు భాకాంక్షలు తెలియజేస్తూ, మొట్టమొదటిసారిగా విగ్రహ ప్రతిష్ఠతో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మలిపెడ్డి సత్యనారాయణ గుప్తా దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్, మీనానంధీశ్వర్, నాయకులు రఘునాథ్ యాదవ్, నక్కల వెంకటేశ్ గౌడ్, పల్లె శ్రీనివాస్ రెడ్డి, బీమారం వీరేష్, మలిపెడ్డి శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, దినేష్ సాగర్, శివమ్, డిస్కో శ్రీనివాస్, వెంకటేశ్, చింతలపల్లి నరసింహరెడ్డి, పోల శశిధర్, ఎంసాని శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుంకుమార్చన



**జగిత్యాల ,అక్షర వేదం**
ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా కుంకుమార్చన పూజ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించారు. ఒకరినొకరు కుంకుమ పెట్టుకుని ఆడపడుచులు ఆనందోత్సాహాలతో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ కార్యక్రమాన్ని డబ్బా గ్రామ దుర్గాదేవి కమిటీ సభ్యులు నిర్వహించగా, అర్చకులు మంత్రోచ్ఛారణల మధ్య కుంకుమార్చన జరిపారు. భక్తులు అమ్మవారి కరుణతో కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించగా, నవరాత్రి ఉత్సవాల సందడి గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.